ANDHRA JYOTHI

12 MAY 2020

## యానాంలో భద్రత మరింత కట్టుదిట్టం: పరిపాలనాధికారి

యానాం, మే 11: అమలాపురం మండలంలో ఒకరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ కావడంతో యానాంలో భద్రత కట్టుదిట్టం చేశామని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా అన్నారు. సోమవారం ఆయన పలు షాపులను తనిఖీ చేశారు. కొన్నిషాపుల యజమానులు నిబంధనలు పాటించక పోవడంతో షాపులు మూయించి వేశామన్నారు. బుధవారంనుంచి షాపులు ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు తెరవాలన్నారు. అత్యవసరమైతేనే రావాలన్నారు. యానాం సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టు వద్ద వాహనాలను ఆయన తనిఖీ చేశారు.

12/5/2020 ENADU

## యానాంలో రేపటి నుంచి కొనుగోళ్లకు అనుమతి

**యానాం:** యానాంలో రేపటి నుంచి వ్యాపార సంస్థలు, అన్ని రకాల దుకాణాలు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు పనిచేస్తాయని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు.

**యానాం:** యానాం ప్రజల స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 300 మందికి ఈలప్రోలు విష్ణువర్ధనరావు నిత్యావసరాలు పంపిణీ చేశారు.

PRAJA SAKTHI

12 MAY 2020

యానాం : దరియాల తిప్పలో ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు నూకాంబరం, అర్జున్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ఓల్డేజ్ హోమ్‌లో పనిచేస్తున్న 225 మంది సిబ్బందికి యానాం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఇ.విష్ణువర్ధనరావు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.